రవాణా వ్యవస్థ

జంతువుల్లో రవాణా వ్యవస్థ

1. ఆహార పదార్థాల రవాణా, ఆక్సిజన్ రవాణా, హార్మోన్‌ల రవాణాకు అవసరమైన వ్యవస్థ ?

జ. రవాణా వ్యవస్థ

2. జీవ పదార్థంలో ఉండే నీటి శాతం?

జ. 80 శాతం

3. అమీబా వంటి ఏకకణ జీవుల్లో పదార్థాల రవాణా వేటి వల్ల జరుగుతుంది?

జ. విసరణ లేదా జీవ పదార్థ చలనం వల్ల

4. పదార్థాల రవాణాకు బహుకణ జీవులు రూపొందించుకున్న ప్రత్యేక ద్రవాలు?

జ. రక్తం, శోషరసం

5. రక్త ప్రసరణ వ్యవస్థలో ముఖ్యమైన భాగాలు?

జ. గుండె, రక్తం, రక్త నాళాలు

6. రక్తం తెల్ల రంగులో ఉండే జంతువులు?

జ. బొద్దింక, గొల్లభామ

7. ఏ జంతువుల్లో నీలం రక్తం ఉంటుంది?

జ. పీత, నత్త

8. వానపాము, కప్పలు, సరీసృపాలు, పక్షులు, క్షీరదాల్లో రక్తం ఏరంగులో ఉంటుంది?

జ. ఎర్రగా

9. ఎర్రరక్త కణాలు లేని జీవి?

జ. వానపాము

10. రక్తనాళాలు లేని జీవులు?

జ. కీటకాలు, మొలస్కా జీవులు

11. బొద్దింక హృదయంలోని గదుల సంఖ్య?

జ. 13

12. వానపాములో హృదయాల సంఖ్య?

జ. 8 జతలు

13. రక్తం శరీర కుహరంలోని కోటరాలలో ప్రవహించే రక్త ప్రసరణను ఏమంటారు?

జ. స్వేచ్ఛాయుత రక్త ప్రసరణ వ్యవస్థ

14. హృదయం రక్తాన్ని రక్తనాళాల ద్వారా సరఫరా చేసే రక్త ప్రసరణని ఏమంటారు?

జ. బంధిత రక్త ప్రసరణ వ్యవస్థ

15. వానపాము శాస్త్రీయ నామం?

జ. మెగా స్కోలెక్స్

16. వానపాములో ఆహారనాళానికి పైన ఉండే రక్త నాళం?

జ. పృష్ఠ రక్తనాళం

17. వానపాములో ఆహార నాళానికి కింద ఉండే రక్త నాళం?

జ. ఉదర రక్త నాళం

18. వానపాములో రక్తాన్ని సేకరించే రక్త నాళం?

జ. పృష్ఠ రక్త నాళం

19. వానపాములో రక్తాన్ని సరఫరా చేసే రక్త నాళం?

జ. ఉదర రక్త నాళం

20. వానపాము శరీరంలో ముఖ్య సిరగా పనిచేసే రక్త నాళం?

జ. పృష్ఠ రక్తనాళం

21. వానపాము శరీరంలో ముఖ్య ధమనిగా పనిచేసే రక్తనాళం?

జ. ఉదర రక్తనాళం

22. పృష్ఠ రక్తనాళంలో రక్తం ఏమార్గంలో ప్రసరిస్తుంది?

జ. వెనుక నుంచి ముందుకు

23. ఉదర రక్త నాళంలో రక్తం ఏ మార్గంలో ప్రసరిస్తుంది?

జ. ముందు నుంచి వెనుకకు

24. స్వేచ్ఛాయుత రక్త ప్రసరణ వ్యవస్థ ఉన్న జీవికి ఉదాహరణ?

జ. బొద్దింక, సీతాకొక చిలుక

25. పక్షాకార కండరాలున్న జంతువు?

జ. బొద్దింక

26. బొద్దింక శరీరం ఎన్ని కోటరాలుగా విభజించి ఉంటుంది? అవి ఏవి?

జ. 1.హృదయావరణ కోటరం 2.పర్యాంతరాంగ కోటరం 3.ఉదర కోటరం

27. బొద్దింక హృదయం ఉండే కోటరం?

జ. హృదయావరణ కోటరం

28. హృదయ గదుల పార్శ్వకుడ్యంలో ఉండే రంధ్రాలు?

జ. కుల్యాముఖాలు

29. పక్షాకార కండరాల ఆకారం?

జ. విసన కర్ర

30. పక్షాకార కండరాలు సంకోచం చెందినప్పుడు రక్తం శరీర కుహరం నుంచి దేనిలోకి ప్రవేశిస్తుంది?

జ. హృదయావరణ కుహరంలోకి

31. పక్షాకార కండరాలు సడలినప్పుడు రక్తం హృదయావరణ కుహరం నుంచి దేనిలోకి ప్రవేశిస్తుంది?

జ. హృదయంలోకి

32. సిరాసరణి ఉండని జంతువులు?

జ. పక్షులు, క్షీరదాలు

33. బొద్దింకలో రక్తాన్ని హృదయంలోకి పంపడానికి సహాయపడేవి?

జ. పక్షాకార కండరాలు

34. బొద్దింక తలలో ఉండే కోటరాన్ని ఏమంటారు?

జ. శిరఃకోటరం

35. ఉభయ జీవుల్లో సిరాసరణి వేటి ద్వారా ఏర్పడుతుంది?

జ. మహాసిరల కలయిక వల్ల

36. చేప హృదయంలో గదుల సంఖ్య?

జ. 2

37. అసంపూర్ణంగా విభజన చెందిన జఠరిక ఉన్న జంతువుకు ఉదాహరణ?

జ. తొండ, పాము

38. ఉభయ జీవుల్లో మహాసిరలు కలిసి ఏర్పడేది?

జ. సిరాసరణి

39. చేపల్లో ఆమ్లజని రహిత రక్తం ఆమ్లజనీకరణం చెందే ప్రదేశం?

జ. మొప్పలు

40. చేపల్లో ఉండే రక్త ప్రసరణను ఏమంటారు?

జ. ఏకవలయ ప్రసరణ

41. ద్వివలయ ప్రసరణ జరిగే జంతువులకు ఉదాహరణ?

జ. కప్ప, సరీసృపాలు, పక్షులు, క్షీరదాలు

మానవునిలో రవాణా వ్యవస్థ – మానవ హృదయం

1. మానవ హృదయాన్ని రక్షించే ఎముకల నిర్మాణాలు?

జ. పక్కటెముకల పంజరం, వెన్నెముక

2. మానవ హృదయ పరిమాణం?

జ. వ్యక్తి పిడికిలితో సమానం

3. మానవ హృదయం ఏ కండరంతో నిర్మితమై ఉంటుంది?

జ. హృదయ కండరం

4. హృదయం చుట్టూ ఉన్న రెండు పొరలను ఏమంటారు?

జ. హృదయావరణం

5. హృదయావరణ పొరల మధ్య ద్రవాన్ని ఏమంటారు?

జ. హృదయావరణ ద్రవం

6. రెండు పొరల మధ్య కుహరాన్నేమంటారు?

జ. హృదయావరణ కుహరం

7. హృదయానికి రక్తాన్ని తీసుకొచ్చే అతిపెద్ద సిరలను ఏమంటారు?

జ. మహా సిరలు లేదా బృహత్సిరలు

8. హృదయం నుంచి రక్తాన్ని తీసుకొని పోయే అతి పెద్ద ధమనులను ఏమంటారు?

జ. మహా ధమనులు

9. సిరల్లో ప్రవహించు రక్తం?

జ. ఆమ్లజని రహిత రక్తం

10. పుపుస సిరల్లో ప్రవహించే రక్తం?

జ. ఆమ్ల జని సహిత రక్తం

11. శరీర పై భాగాల నుంచి ఆమ్లజని రహిత రక్తాన్ని సేకరించే రక్తనాళం?

జ. పూర్వ లేదా ఊర్ధ్వ మహాసిర

12. శరీర దిగువ భాగాల నుంచి ఆమ్లజని రహిత రక్తాన్ని సేకరించే రక్తనాళం?

జ. పర లేదా అధోమహాసిర

13. ఊపిరితిత్తుల నుంచి ఆమ్లజని సహిత రక్తాన్ని సేకరించే రక్త నాళం?

జ. పుపుససిర

14. ఎడమ జఠరిక నుంచి బయలు దేరి ఊపిరితిత్తులకు తప్ప శరీరంలోని అన్ని భాగాలకు ఆమ్లజని సహిత రక్తాన్ని పంపిణీ చేసే రక్త నాళం?

జ. దైహిక ధమని

15. కుడి జఠరిక నుంచి బయలుదేరి ఊపిరితిత్తులకు రక్తాన్ని సరఫరా చేసే రక్తనాళం?

జ. పుపుస ధమని

16. హృదయం గోడలకు ఆమ్లజని సహిత రక్తాన్ని సరఫరా చేసే రక్తనాళం?

జ. హృదయ ధమనులు లేదా కరోనరి ధమనులు

17. హృదయంలో కుడి, ఎడమ కర్ణికలను వేరుపరిచే విభాజకం?

జ. కర్ణికాంతర విభాజకం

18. హృదయంలో కుడి, ఎడమ జఠరికలను వేరుపరిచే విభాజకం?

జ. జఠరికాంతర విభాజకం

19. కర్ణికలను, జఠరికలను వేరు చేసే విభాజకం?

జ. కర్ణికా–జఠరికా విభాజకం

20. కుడి కర్ణిక, కుడి జఠరికలోకి దేని ద్వారా తెరచుకుంటుంది?

జ. కుడి కర్ణికా – జఠరికా రంధ్రం

21. ఎడమ కర్ణిక, ఎడమ జఠరికలోకి దేని ద్వారా తెరచుకుంటుంది?

జ. ఎడమ కర్ణికా – జఠరికా రంధ్రం

22. కవాటాలను వాటి స్థానంలో బంధించి ఉంచే బంధన కణజాల తంతువులు?

జ. స్నాయు రజ్జువులు

23. కుడి కర్ణికా, జఠరిక రంధ్రాన్ని కప్పుతూ ఉండే కవాటం?

జ. అగ్రత్రయ కవాటం

24. రెండు అగ్రాలు లేదా దళాలు ఉన్న కవాటాన్ని ఏమంటారు?

జ. అగ్రద్వయ లేదా ద్విపత్ర లేదా మిట్రల్ కవాటం

25. ఎడమ కర్ణిక, జఠరికా రంధ్రాన్ని కప్పుతూ ఉండే కవాటం?

జ. అగ్రద్వయ కవాటం

26. కుడి జఠరిక నుంచి పుపుస మహాధమని బయలుదేరే చోట ఉన్న కవాటం?

జ. పుపుస కవాటాలు

27. ఎడమ జఠరికలో మహా ధమని బయలుదేరే చోట ఉన్న కవాటం?

జ. మహాధమని కవాటాలు

28. హృదయం చేసే ఓ సంకోచం, సడలికను ఏమంటారు?

జ. హృదయ స్పందన

29. హృదయ సంకోచ, సడలికలను ఏమంటారు?

జ. సిస్టోల్, డయాస్టోల్

30. రక్తం ప్రవహించే మార్గాన్ని ఏమంటారు?

జ. ప్రసరణ వలయం

31. హృదయం నిమిషానికి ఎన్ని సార్లు సంకోచ, సడలికలు జరుపుతుంది?

జ. 70-80 సార్లు

32. హృదయ స్పందనలో రెండు కర్ణికలు ఒకేసారి సంకోచం చెంది రక్తంను జఠరికల్లోకి పంపే దశ?

జ. కర్ణికల సిస్టోల్

33. రెండు జఠరికలు ఒకే సారి సంకోచం చెంది రక్తాన్ని రక్తనాళాల్లోకి పంపే దశ?

జ. జఠరికల సిస్టోల్

34. కర్ణికలు, జఠరికలు సడలే దశ?

జ. జఠరికల డయాస్టోల్

35. ఊపిరితిత్తులకు, హృదయానికి మధ్య జరిగే రక్త ప్రసరణ వలయం?

జ. పుపుస వలయం

36. హృదయానికి, శరీర అవయవాల మధ్య జరిగే రక్త ప్రసరణ వలయం?

జ. దైహిక వలయం

37. పుపుస, దైహిక వలయాల ద్వారా రక్తాన్ని పంపు చేసే హృదయాన్ని ఏమంటారు?

జ. ద్వి వలయ ప్రసరణ హృదయం

38. రక్తనాళాల్లో రక్తం ఎలా ప్రసరిస్తుంది?

జ. రక్త పీడనం వల్ల

39. రక్తపీడనం ఏ రక్త నాళాల్లో ఎక్కువగా ఉంటుంది?

జ. ధమనుల్లో

40. రక్త పీడనాన్ని కొలిచే పరికరం?

జ. స్ఫిగ్మో మానోమీటరు

41. మానవుని సామాన్య రక్తపీడనం?

జ. 120/80

42. రక్త పీడనం 120/80 లో 120 దేన్ని సూచిస్తుంది?

జ. సిస్టోలిక్ పీడనం

43. రక్తపీడనం 120/80లో 80 దేనిని సూచిస్తుంది?

జ. డయాస్టోలిక్ పీడనం

44. 120/80 కంటే ఎక్కువగా ఉండే రక్త పీడనాన్ని ఏమంటారు?

జ. అధిక రక్త పీడనం లేదా హైపర్ టెన్షన్ లేదా High B.P.

45. High B.P. కి కారణం?

జ. కొలెస్టరాల్ ధమనుల గోడలను చేరడం

46. ఎడమ జఠరికలో మహా ధమని ప్రారంభమయ్యే చోట ఉండే కవాటాల సంఖ్య?

జ. 3

47. ఏ రక్తనాళంలో అడ్డంకులేర్పడితే గుండెపోటు సంభవిస్తుంది?

జ. హృదయ ధమని

రక్తం– దానిలోని అంశాలు:

1. రక్తం గురించి అధ్యయనం చేసే శాస్త్రం?

జ. హిమటాలజీ (Haematology)

2. ద్రవరూప కణజాలం అని దేనినంటారు?

జ. రక్తం

3. రక్తంలోని కణాంతర ద్రవాన్ని ఏమంటారు?

జ. ప్లాస్మా

4. రక్తం గడ్డ కట్టకుండా ఉండటానికి ఉపయోగించే ద్రావణాలు?

జ. సోడియం ఆక్సలేట్ లేదా సోడియం సిట్రేట్

5. 0.9 శాతం సోడియం క్లోరైడ్ ద్రావణాన్ని ఏమంటారు?

జ. సెలైన్

6. రక్తం గడ్డ కట్టకుండా సేకరించే ద్రవపదార్థాన్ని ఏమంటారు?

జ. ప్లాస్మా

7. రక్తాన్ని గడ్డ కట్టించిన తర్వాత సేకరించే పదార్థం?

జ. సీరమ్

8. రక్త పరిమాణంలో ప్లాస్మా శాతం?

జ. 60 శాతం

9. ప్లాస్మాలో నీటి శాతం?

జ. 85 – 90 శాతం

10. ప్లాస్మాలో ముఖ్యమైన అకర్బన పదార్థాలు?

జ. సోడియం క్లోరైడ్స్, బైకార్బొనేట్స్

11. ప్లాస్మాలో లవణాల శాతం?

జ. 0.85 నుంచి 0.9 శాతం

12. ప్లాస్మాలో ఎంత శాతం కర్బన పదార్థాలుంటాయి?

జ. 6 నుంచి 8 శాతం

13. ప్లాస్మాలో ఉన్న కర్బన పదార్థాలు?

జ. చక్కెరలు, అమైనో ఆమ్లాలు, ఫాటీ ఆమ్లాలు, యూరియా, లిపిడ్‌లు, ప్రొటీన్‌లు,

14. రక్తంను రక్తనాళాల్లో గడ్డ కట్టకుండా చేసే పదార్థం?

జ. హిపారిన్

15. ప్లాస్మాలో ఉండే ప్రొటీనులు?

జ. ఆల్బ్యుమిన్, గ్లోబ్యులిన్, ఫైబ్రినోజన్, ప్రోత్రాంబిన్

16. ప్లాస్మాలో అతిముఖ్యమైన ప్రొటీన్?

జ. ఆల్బ్యూమిన్

17. రక్తం గడ్డకట్టడంలో ఉపయోగపడే ప్రొటీనులు?

జ. ఫైబ్రినోజిన్, ప్రోత్రాంబిన్

18. ఓ మిల్లీ లీటరు రక్తంలో ఉండే ఎర్రరక్తకణాల సంఖ్య?

జ. $4.5 - 5.5 \times 10^6$

19. ఎర్రరక్తకణాల్లో కేంద్రకం కలిగిన జీవులు?

జ. ఒంటె, లామా

20. పెద్దవారిలో ఎర్రరక్తకణాలు ఎక్కడ ఏర్పడుతాయి?

జ. అస్థి మజ్జలో

21. చిన్నవారిలో ఎర్రరక్తకణాలు ఎక్కడ ఏర్పడుతాయి?

జ. కాలేయం, ప్లీహం

22. ఎర్రరక్తకణాల ఉత్పత్తి?

జ. ఎరిత్రోపాయిసిస్

23. ఎర్రరక్త కణాల జీవిత కాలం?

జ. 120 రోజులు

24. ఎక్కువగా ఎర్రరక్తకణాలు దేనిలో విచ్ఛిన్నమవుతాయి?

జ. ప్లీహంలో

25. ఎర్ర రక్తకణాల శ్మశాన వాటిక అని దేనినంటారు?

జ. ప్లీహం

26. ప్రతిరోజు విచ్ఛిన్నమయ్యే ఎర్ర రక్తకణాల సంఖ్య?

జ. 10×10^{12}

27. హీమోగ్లోబిన్‌లో ఉండే ప్రొటీను?

జ. గ్లోబిన్

28. హీమోగ్లోబిన్‌లో ఉన్న కర్బన పరమాణువు?

జ. పోర్ఫిరిన్

29. ఓ మిల్లీ లీటరు రక్తంలో ఉండే తెల్ల రక్తకణాల సంఖ్య?

జ. $5 - 9 \times 10^3$

30. తెల్ల రక్తకణాలు ఏర్పడే ప్రదేశం?

జ. లింఫ్ కణుపులు, ప్లీహం, థైమస్ గ్రంధి

31. తెల్ల రక్త కణాల జీవిత కాలం?

జ. 12 - 13 రోజులు

32. భక్షక కణాలు అని ఏ కణాలను అంటారు?

జ. తెల్ల రక్తకణాలు

33. తెల్ల రక్తకణాలు ఎన్ని రకాలు? అవి ఏవి?

జ. 2 రకాలు 1) గ్రాన్యులోసైట్స్ 2) ఎగ్రాన్యులోసైట్స్

34. గ్రాన్యులోసైట్‌ల రకాలు?

జ. 1) ఎసిడోఫిల్స్ 2) బేసోఫిల్స్ 3) న్యూట్రోఫిల్స్

35. ఎగ్రాన్యులోసైట్‌ల రకాలు?

జ. 1) లింఫోసైట్స్ 2) మోనోసైట్స్

36. ఆమ్ల రంజకాల్లో రంగును సంతరించుకునే గ్రాన్యులోసైట్స్‌ను ఏమంటారు?

జ. ఎసిడోఫిల్స్

37. పరాన్న జీవులను ప్రతిఘటించి, ఎలర్జీ ప్రతిచర్యలను తగ్గించే కణం?

జ. ఎసిడోఫిల్స్

38. రెండు తమ్మెల కేంద్రకం ఉన్న రక్తకణం?

జ. Acidophills

39. క్షార రంజకాలతో రంగును సంతరించుకునే కణాలు?

జ. Basophills

40. 'ఎస్' ఆకార కేంద్రకం ఉన్న రక్త కణం?

జ. బేసోఫిల్స్

41. గాయాలు మానడంలో సహాయపడే రక్త కణం?

జ. బేసోఫిల్

42. తటస్థ రంజకాలతో రంగును సంతరించుకునే రక్తకణం?

జ. న్యూట్రోఫిల్స్

43. కేంద్రకానికి 5 లేదా 6 తమ్మెలున్న రక్తకణం?

జ. న్యూట్రోఫిల్స్

44. జీవ పదార్థంలో బాక్టీరియాల సంహరణ దేనిలో జరుగుతుంది?

జ. న్యూట్రోఫిల్స్

45. శరీరానికి మొదటి వరుస రక్షక భటులు అని వేటినంటారు?

జ. న్యూట్రోఫిల్స్

46. తెల్ల రక్తకణాల్లో అతి చిన్న కణాలు?

జ. లింఫోసైట్స్

47. ఎయిడ్స్ వ్యాధిలో నశించే రక్తకణాలు?

జ. లింఫోసైట్స్

48. గుండ్రంగా ఉండి, పెద్ద కేంద్రకం ఉన్న రక్త కణం?

జ. లింఫోసైట్

49. తెల్ల రక్తకణాల్లో అతి పెద్ద కణం?

జ. మోనోసైట్

50. మూత్ర పిండాకారంలో కేంద్రకం ఉన్న రక్త కణం?

జ. మోనో సైట్ (Monocyte)

51. వ్యాధులను నయం చేయడంలో తోడ్పడే రక్తకణం?

జ. Monocyte

52. రక్తం గడ్డ కట్టడంలో ప్రముఖపాత్ర వహించే రక్త కణాలు?

జ. రక్త ఫలకికలు

రక్త వర్గాలు

1. ఓ వ్యక్తి రక్తాన్ని మరో వ్యక్తికి అతని సిరల ద్వారా ఎక్కించడాన్ని ఏమంటారు?

జ. రక్త ప్రవేశనం

2. రక్త వర్గాలను కనుగొన్న శాస్త్రవేత్త?

జ. కారల్ లాండ్ స్టీనర్ (1900)

3. రక్త కణాలు గుంపులుగా ఏర్పడడాన్ని ఏమంటారు?

జ. రక్త గుచ్ఛకరణం

4. ప్రతి జనకాలు దేని మీద ఉంటాయి?

జ. ఎర్ర రక్తకణాలు

5. ప్రతి రక్షకాలు దేనిలో ఉంటాయి?

జ. ప్లాస్మాలో

6. ఎర్రరక్త కణాల మీద ఉండే ప్రతిజనకాలు?

జ. ప్రతి జనకం–A, ప్రతి జనకం–B

7. ప్లాస్మాలో ఉండే ప్రతి రక్షకాలు?

జ. ప్రతి రక్షకం–A, ప్రతి రక్షకం–B

8. మానవుడిలో రక్త వర్గాల రకాలు?

జ. 4. అవి A, B, AB, O

9. A రక్త వర్గం వ్యక్తుల ఎర్ర రక్తకణాల మీద ఉండే ప్రతి జనకం?

జ. ప్రతిజనకం A

10. 'B' రక్తవర్గం వ్యక్తుల ఎర్ర రక్తకణాల మీద ఉండే ప్రతి జనకం?

జ. ప్రతిజనకం B

11. ప్రతి రక్షకం 'B' ఉన్న రక్త వర్గం?

జ. A

12. ప్రతిరక్షకం 'A' ఉన్న రక్త వర్గం?

జ. B

13. ప్రతి రక్షకాలు A,B లు రెండూ లేని రక్తవర్గం?

జ. AB

14. ప్రతి జనకాలు A, B లు రెండూ లేని రక్తవర్గం?

జ. O రక్త వర్గం

15. ప్రతి జనకం A,B లు రెండూ ఉండే రక్త వర్గం?

జ. AB

16. ప్రతి రక్షకం A, B లు రెండూ ఉండే రక్త వర్గం?

జ. O

17. విశ్వదాత అని ఏ రక్త గ్రూపు వ్యక్తులను అంటారు?

జ. O

18. విశ్వగ్రహీత అని ఏ రక్తగ్రూపు వ్యక్తులను అంటారు?

జ. AB

19. ఓ వ్యక్తి రక్తాన్ని మరో వ్యక్తికి దేని ద్వారా ఎక్కిస్తారు?

జ. సిర ద్వారా

20. రక్త గుచ్ఛకరణానికి కారణమైన చర్య?

జ. ప్రతి జనకం –ప్రతి రక్షకాల మధ్య చర్య

21. మన దేశంలో Rh^+ రక్తం ఉన్న వారి శాతం?

జ. 93 శాతం

22. దాతల నుంచి గ్రహించిన రక్తాన్ని నిలువచేసే కేంద్రాలను ఏమంటారు?

జ. రక్తసేకరణ కేంద్రాలు (Blood Banks)

23. ఏ వయసులో వారు రక్త దానం చేయవచ్చు?

జ. 16-60 సంవత్సరాలు

24. A రక్త వర్గం వ్యక్తికి సరిపోయే రక్త వర్గం?

జ. A and O

25. B రక్త వర్గం వ్యక్తికి సరిపోయే రక్త వర్గం?

జ. B and O

26. AB రక్త వర్గం వ్యక్తికి సరిపోయే రక్త వర్గం?

జ. A, B, AB and O

27. O రక్త వర్గం వ్యక్తికి సరిపోయే రక్త వర్గం?

జ. O మాత్రమే